క్లుప్తంగా

నేటి నుంచి రెండో విడత అవగాహన

బేస్తవారిపేట: మండలంలోని సచివాలయాల్లో రెండో విడత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డుల ఏర్పాటు, అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.పార్వతి తెలిపారు. ఈ నెల 24న అక్కపల్లె, 28న బసినేపల్లె, 29న గలిజేరుగుళ్ల, 30న కోనపల్లె, డిసెంబర్ 1న మోక్షగుండం, 4న పెద్ద ఓబినేనిపల్లె, 5న జేబీకే పురం సచివాలయాల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది, ఈఓపీఆర్డీ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు బీజేపీ వినతి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని గిద్దలూరులో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ పార్టీ నాయకులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించే పాత్రికేయులు ఒకేచోట కూర్చునేందుకు ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. బీజేపీ నాయకులు రామాంజనేయులు, శేఖర్, పిడతల రమేష్‌రెడ్డి, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామీణ విత్తన పథకంపై అవగాహన

గిద్దలూరు రూరల్: గ్రామీణ విత్తన పథకంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంజీవరాయుడుపేట, ఓబులాపురం గ్రామాల్లోని రైతులకు గురువారం గ్రామీణ విత్తన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎల్ కోటలో గ్రామసభ

కంభం: మండలంలోని ఎల్‌కోట సచివాలయంలో గురువారం ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి నూతన పనులను గుర్తించి పనుల జాబితా గ్రామసభలో ఆమోదపరిచారు. అధికారులు, ప్రజాప్రతినిధులుకలిసిగ్రామంలోర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, ఏపీఓ ఏడుకొండలు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదువుకోవాలి

బేస్తవారిపేట: విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడాలని హెచ్ఎం కర్నాటి తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో కేరీర్ గైడెన్స్ డే సందర్భంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పాఠశాల దశలోనే ఉన్నత ఆశయాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. ఆశయ సాధనకు నిరంతరం శ్రమించాలని తెలిపారు. విద్యార్థినులతో తమకు ఇష్టమైన వివిధ వృత్తులకు సంబంధించిన వేషధారణలు వేయించారు. భవిష్యత్‌లో ఎంపిక చేసుకున్న వృత్తిలోకి చేరేందుకు మార్గాలపై అవగాహన కల్పించారు.

బాబా ఆలయంలో అన్నదానం

గిద్దలూరు రూరల్: సత్యసాయిబాబా జన్మదినం సందర్భంగా పట్టణంలోని రేడియో బావి సమీపం సత్యసాయి మందిరంలో సత్యసాయిసేవా సమితి మండల కన్వీనర్ ఎస్.అనంతరామయ్య ఆధ్వర్యంలో గురువారం భక్తులకు అన్నదానం చేశారు. మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో తెగుళ్లు దూరం

పుల్లలచెరువు: సేంద్రియ ఎరువుల వాడకంతో తెగుళ్లను దూరం చేయవచ్చని ఉద్యానవన శాఖాధికారి ఆదిరెడ్డి అన్నారు. గురువారం పుల్లలచెరువులోని రైతులు సాగు చేసిన మిరప పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రస్తుతం మిరప తోటల్లో ఆకులు ముడతగా వస్తున్నాయని, రైతులు బొబ్బర తెగులు, కుచ్చుముడత ఆపోహలు పడి విపరీతంగా మందులు వాడుతున్నారని చెప్పారు. ముడత తామరపురుగు, వైరస్ వలన కాదని కేవలం సూక్ష్మపోషకాల లోపం వలన వస్తాయని తెలిపారు. రైతులతో పాటు సిబ్బంది నాయక్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పెద్దదోర్నాల: విద్యార్థులు నిబద్ధతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈఓ మస్తాన్ నాయక్ కోరారు. మండల కేంద్రంలోని భ్రమరాంబ డిగ్రీ కళాశాల, వసంత జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ బట్టు రమణారెడ్డి, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ శామ్యేల్ జోబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రసాద్, దేవయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెంజిమెన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అభివృద్ధి జరగాలంటే జగనన్నే సీఎం కావాలి

దర్శి: కులమతాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. బసిరెడ్డి పల్లిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ఎంపీడీఓ కుసుమకుమారి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలాఅమీన్‌బాషా, ఎంపీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, వట్టి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని జేసీ అగ్రహారంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. సర్పంచ్ మేకల రాజేశ్వరి, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ బుగ్గారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని సంజీవరాయుడుపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని రాచర్ల రోడ్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ మాట్లాడారు. కమిషనర్ వై.రామకృష్ణ, మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, కౌన్సిలర్ రిబ్కా, మండల సచివాలయం కన్వీనర్ ఓబులరావు, పట్టణ సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు పాల్గొన్నారు.

కంభం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమాన్ని గురువారం మండలంలోని చిన్నకంభం సచివాలయం పరిధిలో నిర్వహించారు. మండల కన్వీనర్ చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సర్పంచ్‌లు రసూల్, బోడయ్య, ఉప సర్పంచి సయ్యద్ ఖాసిం, వైస్ ఎంపీపీ హసీనా, సాగర్, డిష్‌బాబు పాల్గొన్నారు.

రాచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే నిరుపేద జీవితాల్లో వెలుగులు రేఖలు నిండాయని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మండలంలోని చోళ్లవీడు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, సర్పంచ్ గోతం నారాయణ, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు సూర పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



మార్కాపురంలో సంక్షేమ లబ్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ, నాయకులు

పెద్దారవీడు: మండలంలోని ఏనుగులదిన్నెపాడులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచ్ బలుసుపాటి లూథియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సచివాలయ కన్వీనర్లు ఏర్వ మల్లికార్జునరెడ్డి, కొటారి ఆదిలక్ష్మమ్మ, ఆశీర్వాదం, గృహసారథులు ఏర్వ ఆల్లూరిరెడ్డి, ఏర్వ సంజీవరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

ముండ్లమూరు: జగనన్న పాలనలో అర్హత గల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరిందని వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని నాయుడుపాలెం సచివాలయం వద్ద గురువారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిజిటల్ అసిస్టెంట్ సచివాలయ పరిధిలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. సర్పంచ్ గొర్రె శ్రీదేవి, వైస్ సర్పంచ్ కల్పన, పంచాయితీ కార్యదర్శులు సురేష్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని దారంవారిపాలెంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్స్ పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంకానాగార్జునరెడ్డి, ఎంఎల్‌ఓ నాగమల్లేశ్వరరెడ్డి, నాయకులు దారం ఇంద్రసేనారెడ్డి, ఏపీఎం దేవరాజ్, కేజీఎస్ రాజు పాల్గొన్నారు.



కంభం: చిన్న కంభంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

త్రిపురాంతకం: ప్రజలకు మెరుగైన పాలన అందించి సంక్షేమ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడిపించారని, అంతా ఆయనకు మద్దతుగా నిలవాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాత అన్నసముద్రంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, సచివాలయ కో ఆర్డినేటర్ యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మహిళ నాయకురాలు సరళ, పార్టీ నాయకులు పాతకోటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అవినీతి, లంచగొండితనం తగ్గిపోయిందని, పేద బడుగు వర్గాలకు మేలు జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఎంపీపీ కందుల వెంకటయ్య అన్నారు. గురువారం శతకోడు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని నోడల్ అధికారి శరత్ బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ కె.కృష్ణ, సచివాలయ కన్వీనర్లు బ్రహ్మానందరెడ్డి, జక్కె వెంకటేశ్వర్లు, ఆరెపల్లి రంగయ్య, యోహాను పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సజావుగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. గురువారం కాశికుంట తండా సచివాలయం పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అమలు అవుతున్న నవరత్నాల పథకాలు కొనసాగాలంటే తిరిగి జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు. కాశికుంట తండా సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా ఆవిష్కరించారు. మెట్టబోడు తండాలో నాయకులు ఆ తండా పెద్దలు, నాయకులు, కార్యకర్తలతో కాసేపు చర్చించి అక్కడే పల్లెనిద్ర చేశారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, ఎంపీటీసీ మంగ్లిబాయి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మానాయక్ పాల్గొన్నారు.



యర్రగొండపాలెం: జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరోసారి మంచిచేసేందుకు జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందనీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పట్టణంలోని ఒంటెద్దుబండి కాలనీలో నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో 7170 మందికి 24.24 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. అనంతరం 31వ వార్డు రాజ్యలక్ష్మీ కాలనీలో 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36.96 లక్షలతో పైపులైన్ ఏర్పాటుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కమీషనర్ గిరికుమార్, డీఈ సుభానీ, కౌన్సిలర్లు బుశెట్టి నాగేశ్వరరావు, పెళ్లావలి, డి.కరీముల్లా, ఎస్‌కే నాసర్‌వలి, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని పెద్దనాగులవరం సచివాలయ పరిధిలో రూ.12 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీపీ పోరెడ్డి అరుణ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ లబ్ధి ఫ్లెక్సీ, పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ రమణయ్య, నాయకులు చెంచిరెడ్డి, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: మండలంలోని ఏలూరు సచివాలయ పరిధిలో ప్రజలకు రూ.25 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కసిరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి పట్టిక, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈఓఆర్డీ కృష్ణ, సర్పంచ్ సింగయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ గుజ్జుల గిరిబాబురెడ్డి, వీఆర్వో మురళీ, పంచాయతీ కార్యదర్శి శేషగిరి పాల్గొన్నారు.



దర్శి: అభివృద్ధి బోర్డును ప్రారంభిస్తున్న వెంకటరెడ్డి, ఇతర నాయకులు

కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి సచివాలయ పరిధిలో ప్రజలకు రూ.22 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, సర్పంచ్‌లు తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, అంజనీకుమారి అంజయ్య, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, గ్రామ కన్వీనర్ ఎస్.వెంకటస్వామి, సచివాలయ కన్వీనర్, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెదవెంకటరెడ్డి, పేరారెడ్డి, కసిబిసి ఎర్రయ్య, కె.వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని గానుగపెంట సచివాలయ పరిధిలో ప్రజలకు రూ.16.04 కోట్ల మేర లబ్ధి కలిగిందని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ పుచ్చకాయల తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ పుణ్యవతమ్మతో కలిసి సంక్షేమ లబ్ధి పట్టిక, పార్టీ జెండాను ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీడీఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైఎస్సార్ సీపీ పార్టీ మండల అధ్యక్షుడు మురారి, స్థానిక నాయకులు చెన్నకేశవులు, బాలయ్య, వైస్ సర్పంచ్ కె.నర్సమ్మ, డీలర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గురవయ్య, లింగాల శ్రీను, పెద్దిరాజు, కొమ్ము కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

3న రెడ్డి సంఘ కార్తీక వనభోజనాలు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 3న కార్తీక వనభోజన మహోత్సవాన్ని పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు వద్ద ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆయన నివాసంలో గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. మార్కాపురం నియోజకవర్గంలోని రెడ్డి సోదరులందరూ హాజరుకావాలని సుబ్బారెడ్డి కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. సంఘ నాయకులు కేవీ నరసింహారెడ్డి, టి.వెంకటరామిరెడ్డి, కె.బలరామిరెడ్డి, సి.నరసింహారెడ్డి, కె.లక్ష్మీరెడ్డి, డి.వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్ రామిరెడ్డి, కాశిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

తాళ్లూరు (ముండ్లమూరు): భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని తహసీల్దార్ కేవీ ప్రసాద్‌కు దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ప్రతినిధులు గురువారం వినతిపత్రం అందజేశారు. భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడి అన్ని వర్గాల వారి ప్రయోజనాలే లక్ష్యంగా రూపొందించబడినందున దాని ఔనత్యాన్ని ప్రజలకు చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరుతో ఈ నెల 26న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్ జిల్లా కార్యదర్శి దార్ల కోటేశ్వరరావు, ఏరియా కో ఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు ఉన్నారు.

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

దొనకొండ: స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.రాజశేఖర్, ఎన్నికల అధికారి డి.వెంకటరెడ్డి సమక్షంలో నూతన మండల శాఖ ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి వెంకటరెడ్డి నూతనకమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవ అధ్యక్షులు ఏ.ప్రభుదాసు, అధ్యక్షులు ఎం.వెంకటరెడ్డి, సహా అధ్యక్షులు బి.సత్యనారాయణ, సహా అధ్యక్షురాలు కె.లత, ప్రధాన కార్యదర్శి ఈ.రోశయ్య, కోశాధికారి బి.అంజినాయక్, మండల మహిళా కార్యదర్శి ఆర్.స్వప్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లు అందిస్తున్న ఎంఈఓలు

మార్కాపురం రూరల్: విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఎంఈఓలు రాందాస్‌నాయక్, శ్రీనివాసులు సూచించారు. ఒంగోలు సమగ్ర శిక్ష సరఫరా చేసిన ట్యాబ్‌లను ఉపాధ్యాయులకు గురువారం అందించారు. రోజూ ట్యాబ్‌లను విద్యార్థులు తెచ్చుకునేలా చూడాలన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి

పెద్దదోర్నాల: సత్యసాయిబాబా జయంతిని మండలంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి సత్సంగ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. మందిరంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, తండులార్చన, నారాయణసేవ, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలం రోడ్డులోని సాయి సేవా మందిరంలో అన్నదానం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

రాజగోపురాల నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఎమ్మెల్యే కేపీ సమక్షంలో విరాళం అందిస్తున్న రంగయ్య

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి రాజగోపురాల నిర్మాణానికి రూ.1,01,116 విరాళాన్ని వాసవీ విద్యానికేతన్ కరస్పాండెంట్ కందెపు రంగయ్య దంపతులు గురువారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఆలయ చైర్మన్ కేశవరావు మాట్లాడుతూ.. చరిత్ర ప్రసిద్ధి గాంచిన లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నాలుగు రాజగోపుర ప్రాకారాల నిర్మాణానికి దాతలు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, గురువర్ధన్, ప్రధాన అర్చకుడు అప్పనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పురోహితుల ప్రత్యేక పూజలు



మహన్యాసం చెబుతున్న పురోహితులు

కురిచేడు: మండల పురోహిత సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా స్థానిక శ్రీజ్ఞానప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. విశ్వనాథశాస్త్రి, ఆలయ పూజారి కురిచేటి సుబ్బారావులు వారిచేత శ్రీ కాళహస్తీశ్వరునికి మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం, మహిళల చేత విశేష కుంకుమార్చనలు చేయించారు. నవగ్రహ పూజ, ఆంజనేయస్వామి పూజ చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నదానం నిర్వహించారు. పురోహిత సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన టిప్పర్



సంఘటన స్థలం..

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు వద్ద టిప్పర్ చెట్టును ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న కోడిగ చినబాలకు గాయాలయ్యాయి. బుధవారం రాత్రి మండలంలోని రెడ్డి నగర్ నుంచి టిప్పర్ అద్దంకి వైపు వెళ్తుండగా మార్గంమధ్యలో దర్శి–అద్దంకి ప్రధాన రహదారిలో ఉల్లగల్లు వద్ద చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నాడు. క్లీనర్ చినబాలకు గాయాలు కావడంతో ఒంగోలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

క్రీడాకారులకు అభినందనలు



కీడాకారులను అభినందిస్తున్న హెచ్ఎం, పీడీ

కొనకనమిట్ల: అన్నమయ్య జిల్లా చిట్వేలు, కర్నూలులో ఇటీవల నిర్వహించిన అండర్–14, 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ, రగ్బీ పోటీల్లో గొట్లగట్టు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, పీడీ ఎం.బాలగురవయ్య మాట్లాడుతూ.. రగ్బీలో ఎం.సరిత, కాశీనవీన్ మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. కబడ్డీలో పి.నరహరి ప్రతిభ చాటి, డిసెంబర్‌లో చత్తీస్‌గఢ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని చెప్పారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.